ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 21.04.2025 సమయం.1905 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోది సౌదీ అరేబియాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రేపు జెద్దాకు బయలుదేరి వెళతారు.
2. క్యాథలిక్ మత పీఠాధిపతి పోప్ ఫ్రాన్సిస్ సుదీర్ఘ అనారోగ్యంతో ఈరోజు మరణించారు. ఆయన మరణం పట్ల ప్రపంచ దేశాల నుంచి సంతాప సందేశాలు వ్యక్తమవుతున్నాయి.
3. దేశంలో సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఇంటింటికి కుళాయి నీరు, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య ప్రతి గ్రామానికి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు అందుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
4. ఈశాన్య భారతంలో ఈ నెల 26వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

PM-INDIA -SAUDI ARABIA

ప్రధానమంత్రి నరేంద్రమోది సౌదీ అరేబియాలో రెండు రోజుల పర్యటన నిమిత్తం రేపు జెద్దాకు బయలుదేరి వెళతారు. తన పర్యటనలో భాగంగా మొదట సౌదీ అరేబియాలో వాణిజ్య కేంద్రమైన జెద్దా నగరానికి చేరుకుంటారు. గత నాలుగు దశాబ్దాల కాలంలో భారత ప్రధానమంత్రి ఒకరు జెద్దా సందర్శించడం ఇదే మొదటిసారి. భారత్, సౌదీ అరేబియా దేశాల మధ్య మొదలైన సంబంధాలు ఈనాడు సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి ఎదిగాయని ఆకాశవాణి విలేకరి తెలియజేశారు. అనేక శతాబ్దాల నుంచి ఉన్న సంబంధాలతో ఆర్థిక భాగస్వామ్యం మరింత మెరుగైందని ఇటీవల దశాబ్దాల్లో ఉన్నత స్థాయి చర్చలు, సమావేశాలు, వ్యూహాత్మక ఒప్పందాల కారణంగా ఈ సంబంధాలు మరింత పటిష్టమయ్యాయి. మన దేశానికి సౌదీ అరేబియా ఐదవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో ద్వైపాక్షిక వాణిజ్యం మూడు బిలియన్ అమెరికన్ డాలర్ల స్థాయికి చేరుకుంది.

ఎన్.ఎస్.డి.

POPE FRANCIS

క్యాథలిక్ మత పీఠాధిపతి పోప్ ఫ్రాన్సిస్ సుదీర్ఘ అనారోగ్యంతో ఈరోజు మరణించారు. ఆయన వయసు 88 సంవత్సరాలు. గత పన్నెండేళ్ల నుంచి ఆయన పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. నిరుపేదల ప్రతిధ్వనిగా పేరుగాంచిన పోప్ ఫ్రాన్సిస్ కాథలిక్ చర్చ్ స్వరూప స్వభావాలను పున: రూపకల్పన చేశారు. క్యాథలిక్ చర్చ్ చరిత్రలో అత్యధిక కాలం పీఠాధిపతిగా కొనసాగిన వారిలో పోప్ ఫ్రాన్సిస్ ఒకరు. క్యాథలిక్ మత పీఠాధిపతి పోప్ ఫ్రాన్సిస్ మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోది ప్రగాఢ సంతాపం తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమందికి కరుణ, మానవత్వం బోధించి ఆధ్యాత్మిక ధైర్యాన్ని కల్పించినందుకు పోప్ ఎల్లకాలం గుర్తుండిపోతారని నరేంద్రమోది సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు.

NSD

POPE FRANCIS-WORLD LEADERS

యూరోపియన్ కమిషన్ అధ్యక్షులు ఉర్సుల ఓన్ దేన్ లెయన్, ఈయు కమిషన్ కాజా కల్లాస్, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్, బ్రిటీష్ ప్రధానమంత్రి కైర్ స్టర్మెర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమాయిల్ మెక్రాన్ ప్రభృతులు సంతాప సందేశాలు పంపించారు.

ఎన్.ఎస్.డి

**PM – DAY**

బిజెపి ప్రభుత్వం గత పదేళ్లలో గణనీయమైన మార్పు చెంది, చెప్పుకోదగ్గ రీతిలో సమగ్ర అభివృద్ధి సాధించి, ముందుకు వెళుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు. సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఇంటింటికి కుళాయి నీరు, ప్రతి బిడ్డకు నాణ్యమైన విద్య, ప్రతి వ్యాపారికి ఆర్థిక సహాయం, ప్రతి గ్రామానికి డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు అందుతున్నాయని వివరించారు. ఈరోజు 17వ సివిల్ సర్వీసెస్ డే ఉన్నతాధికారుల దినోత్సవం సందర్భంగా ఆయన న్యూఢిల్లీలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ... యువత, రైతులు, మహిళల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి వేగంగా కృషి చేయాల్సిన అవసరం వుందని నరేంద్రమోది చెప్పారు.

(సౌండ్ బైట్)

పరిపాలన, పారదర్శకత, నూతన ఆవిష్కరణల్లో మన దేశం తనదైన నూతన అధ్యాయాన్ని లిఖించిందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలు, ఆకాంక్ష బ్లాకుల కార్యక్రమం సమగ్రాభివృద్ధి, నూతన ఆవిష్కరణ విభాగాల్లో విశేష కృషి చేసిన ఉన్నతాధికారులకు అవార్డులను అందజేశారు, ఇ-బుక్ ను ఆవిష్కరించారు.

NSD

**BREAK**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

RAHUL LETTER

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థి స్వర్గీయ రోహిత్ వేముల, ఇంకా లక్షలాదిమంది ఎదుర్కొన్న కష్టాలను రూపుమాపేందుకు రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధి – తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రికి రాసిన లేఖలో రాహుల్ గాంధి – డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ - పాఠశాలలో అంటరానితనాన్ని అనుభవించారని, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనేక వర్గాల వారు రోహిత్ వేముల చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారని చెప్పారు. 2016 జనవరిలో విద్యార్థిగా హైదరాబాద్ యూనివర్సిటీలో చదువుతున్న రోహిత్ వేముల అంటరానితనాన్ని ఎదుర్కొని ఆత్మహత్య చేసుకున్న సంగతి తెల్సిందే. అతని మరణంతో విశ్వవిద్యాలయం విద్యార్థులు నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో చేసిన డిమాండ్లలో ఈ చట్టం ఒకటిగా వుంది.

PN

DAY IMD WEATHER

రానున్న ఐదు రోజుల్లో తూర్పు రాజస్థాన్, మధ్యప్రదేశ్, విదర్భ, చత్తీస్ ఘడ్ లలో వడగాల్పుల పరిస్థితి ఉంటుందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దేశ మధ్య ప్రాంతం, గుజరాత్ లలో గరిష్ట ఉష్ణోగ్రత 2 డిగ్రీల సెల్సియస్, రానున్న నాలుగు రోజుల్లో దేశ తూర్పు ప్రాంతంలో 4 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ పెరుగుతుందని ఆ శాఖ తెలిపింది. ఇదిలా ఉండగా, ఈశాన్య భారతంలో ఈ నెల 26వ తేదీ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. కేరళలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందని పేర్కొంది.

కాగా, వచ్చే వారం రోజులపాటు కర్ణాటక, కోస్తాంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారేకాల్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

ఎన్.ఎస్.డి.

MAN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ,విదేశాల ప్రజలతోపంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈనెల 27వ తేదిన ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యేరేడియో కార్యక్రమంలో 121వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి,దూరదర్శన్మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడాప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారంఅవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగుఅనువాదాన్ని అదే రోజు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

NSD

BJP MURSHIDABAD

వక్ఫ్ సవరణ చట్టానికి సంబంధించి హింస జరిగిన పశ్చిమబెంగాల్, ముర్షిదాబాద్ జిల్లా సంషేర్ గంజ్ గ్రామాన్ని కేంద్ర విద్యా శాఖ సహాయమంత్రి డాక్టర్ సుకంత మజుందార్ ఈరోజు సందర్శించారు. ఈ నెల 12వ తేదీన ఈ హింసా ఘటనల్లో జాఫ్రాబాద్ లో మరణించిన హర్ గోవింద దాస్, చందన్ దాస్ కుటుంబాలను మంత్రి పరామర్శించారు. కాగా, ఈ ఘటనలపై ఎన్.ఐ.ఏ చేత దర్యాప్తు జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామస్తుల డిమాండ్లను కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు తెలియజేస్తానని మజుందార్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. సంషేర్ గంజ్ లో హింసాకాండ జరగడం పట్ల మంత్రి - అధికార తృణముల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.

ఎన్.ఎస్.డి.

IPL

ఐపిఎల్ క్రికెట్ లో ఈ సాయంత్రం కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. గుజరాత్ జట్టు పాయింట్ల పట్టికలో 10 పాయింట్లతో కొనసాగుతోంది. మూడు మ్యాచ్ లు గెలిచి, నాలుగు మ్యాచ్ లు ఓడిపోయింది. నిన్న రాత్రి ముంబైలోని వాంఖేడే స్టేడియంలో జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ జట్టు, చెన్నై సూపర్ కింగ్స్ ను తొమ్మిది వికెట్ల తేడాతో ఓడించింది.

NSD

**ఎండ్**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి రేపు ఉదయం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**PM-INDIA -SAUDI ARABIA**

Prime Minister Narendra Modi is scheduled to arrive in Jeddah tomorrow, marking the first visit by an Indian leader to Saudi Arabia's commercial hub in over four decades. During his visit, the Prime Minister will tour a factory and interact with Indian workers stationed there.

The high-profile visit comes amid growing economic ties between the two nations. Indian investment in Saudi Arabia has increased significantly in recent years, reaching approximately USD 3 billion as of August 2023. These investments span diverse sectors including management and consultancy services, construction projects, telecommunications, information technology, financial services, software development, and pharmaceuticals.

[VOICE cast ]

*Many Indian companies and corporate groups have established a robust presence in Saudi Arabia. Organizations such as L&T, TATA, Wipro, TCS, TCIL, Shapoorji & Pallonji, Air India, Go Air, Indigo, and SpiceJet have all made significant inroads into the Saudi market.*

*Let's Hear from the Member of Jeddah Chamber of Commerce Shri Ali Mohammed Ali*

<Byte ALi Mohammed Ali>

*The relationship between the two countries has expanded beyond economic cooperation to include cultural exchanges. In alignment with Saudi Arabia's Vision 2030, bilateral cultural activities have accelerated.*

*The growing cultural partnership was further strengthened in 2021 when an MoU on Yoga Cooperation was signed between the Saudi Ministry of Sports and India's Ministry of AYUSH. Yoga has gained popularity in Saudi Arabia and is now officially recognized as a sporting activity. The Indian Embassy regularly organizes yoga events, including celebrations of the International Day of Yoga.In recognition of her contributions to promoting yoga in Saudi Arabia, Saudi yoga expert Ms. Nouf Marwai was awarded the Padma Shri in 2018.*

*Lets Hear from Ms Nouf Al Maria*

<Byte Nouf AL Marwai>

*This visit of the Prime Minister is expected to further strengthen the diplomatic, economic, and cultural ties between India and Saudi Arabia, reflecting the growing importance of this strategic partnership in the region.*

**POPE FRANCIS-WORLD LEADERS**

World leaders around the globe have expressed deep sorrow and paid heartfelt tributes following the passing of Pope Francis. Pope Francis passed away today, at the age of 88 at his residence in the Vatican's Casa Santa Marta, following a prolonged illness.

In a social media post, Prime Minister Narendra Modi said, Pope Francis will always be remembered as a beacon of compassion, humility and spiritual courage by millions across the world. Prime Minister said that from a young age, the Pope devoted himself towards realising the ideals of Lord Christ. He added that Pope Francis diligently served the poor and downtrodden and ignited a spirit of hope for those who suffered.

European Commission President Ursula von der Leyen paid tribute to Pope Francis, remembering him as a man of profound humility. She highlighted his love for the less fortunate and expressed hope that his legacy would continue to inspire the world. Vice President of the EU Commission Kaja Kallas also expressed her sadness. She extended her condolences to all Catholics in the world.

In a social media post, German Chancellor Olaf Scholz said, the Catholic Church and the world have lost an advocate for the weak, a reconciler, and a warm-hearted person.

British Prime Minister Keir Starmer expressed his sadness. He said Pope Francis' tireless efforts to promote a world that is fairer for all will leave a lasting legacy.

Italian Prime Minister Meloni also expressed deep sorrow and called him a great man and a great pastor.

French President Emmanuel Macron said, From Buenos Aires to Rome, Pope Francis wanted the Church to bring joy and hope to the poorest. **<<<>>>**

**POPE FRANCIS-WORLD LEADERS**

World leaders around the globe have expressed deep sorrow and paid heartfelt tributes following the passing of Pope Francis. Pope Francis passed away today, at the age of 88 at his residence in the Vatican's Casa Santa Marta, following a prolonged illness.

In a social media post, Prime Minister Narendra Modi said, Pope Francis will always be remembered as a beacon of compassion, humility and spiritual courage by millions across the world. Prime Minister said that from a young age, the Pope devoted himself towards realising the ideals of Lord Christ. He added that Pope Francis diligently served the poor and downtrodden and ignited a spirit of hope for those who suffered.

European Commission President Ursula von der Leyen paid tribute to Pope Francis, remembering him as a man of profound humility. She highlighted his love for the less fortunate and expressed hope that his legacy would continue to inspire the world. Vice President of the EU Commission Kaja Kallas also expressed her sadness. She extended her condolences to all Catholics in the world.

In a social media post, German Chancellor Olaf Scholz said, the Catholic Church and the world have lost an advocate for the weak, a reconciler, and a warm-hearted person.

British Prime Minister Keir Starmer expressed his sadness. He said Pope Francis' tireless efforts to promote a world that is fairer for all will leave a lasting legacy.

Italian Prime Minister Meloni also expressed deep sorrow and called him a great man and a great pastor.

French President Emmanuel Macron said, From Buenos Aires to Rome, Pope Francis wanted the Church to bring joy and hope to the poorest. **<<<>>>**

**PM - DAY**

Prime Minister Narendra Modi today asserted that India has moved beyond incremental change to witness impactful transformation in the last ten years as the government is ensuring holistic development in the country. He said holistic development include clean water to every household, quality education to every child, financial access to every entrepreneur and benefits of the digital economy to every village. Modi stated this while addressing Civil Servants on the occasion of 17th Civil Services Day in New Delhi. He said the real progress is about large-scale and meaningful impact. The Prime Minister underlined the need for extraordinary speed to fulfill aspirations of youth, farmers and women in the country saying their dreams are soaring to unprecedented heights. **[ SB - PM Modi ]** Modi added that India is setting new benchmarks in

governance, transparency and innovation. On the occasion, Modi conferred the Prime Minister's Awards for Excellence in Public Administration in the categories of Holistic Development of Districts, Aspirational Blocks Programme, and Innovation to civil servants. He also released two eBooks during the event. Adilabad District Collector Rajarshi Shah received Prime Minister Excellence Award for Narnoor block under NITI Aayog's Aspirational Block Programme in the district.

**RAHUL-LETTER:**

Senior Congress leader and Leader of Opposition in Parliament Rahul Gandhi urged Chief Minister Revanth Reddy to enact Rohith Vemula Act 'so that no child of India has to face what Dr. B.R. Ambedkar, Rohith Vemula and a million others have had to endure'. In a letter addressed to Chief Minister, the former Congress president cited caste-based discrimination experienced by Dr. B.R. Ambedkar at school and said various sections in the two Telugu States have been demanding enactment of the Act after Rohith Vemula, a Dalit scholar at University of Hyderabad, ended his life in January 2016. It was one of the key demands during protest held by the University's students after Rohith's death.

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast Heat wave conditions to prevail over Central India during the next 5 days. According to the IMD, Heat wave conditions will likely be over East Rajasthan, Madhya Pradesh, Vidarbha and Chhattisgarh till the 25th of this month. Maximum temperatures are expected to rise by 2 degrees Celsius over Central India and Gujarat during the next 3 days and by 4 to 6 degrees Celsius over East India during the next 4 days.

Meanwhile, Heavy to very heavy rainfall spell will continue over Northeast India till the 26th of this month. These conditions will also prevail over Kerala and today. The weather agency has also forecast light to moderate rainfall with thunderstorm, lightning and gusty winds over Karnataka, Coastal Andhra Pradesh, Tamil Nadu, Puducherry, Karaikal and Telangana during the next 7 days

**BJP MURSHIDABAD**

Union Minister of State for Education and BJP state president Dr Sukanta Majumdar visited the Waqf Amendment Act related violence hit villages of Samshergunj in Murshidabad district of West Bengal today. Dr Majumdar assured the villagers of Border Security Force BSF camps in the areas. He also visited the family of deceased Hargobinda Das and Chandan Das at Jafrabad. Hargobinda Das and Chandan Das were killed by an unruly mob on 12th April. Police had arrested four persons in this

connection. Villagers demanded NIA investigation into the incident of Murshidabad in the name of protest against the Waqf Amendment Act.

Dr Majumdar informed the villagers that he would convey the demands of the violence affected villagers to the Union Home and Cooperative Minister Amit Shah. He criticized the state government and ruling Trinamool Congress for the incident at Samsherganj.

**IPL**

In IPL T20 Cricket, Kolkata Knight Riders will lock horns with Gujarat Titans at the Eden Garden in Kolkata this evening. The match will begin at 7:30 pm. With five wins in seven matches, Gujarat, holds top position in the points table with 10 points. Kolkata, meanwhile, have pocketed three wins and four losses to spot at seventh place in the points table. Hosts Mumbai Indians defeated Chennai Super Kings by 9 wickets at Wankhede Stadium last night. NSD 6